రహదారులపై మళ్లీ చెత్త డబ్బాలు!

477 జీవీపీ పాయింట్లలో 931 బిన్ల ఏర్పాటు

నూతన టెక్నాలజీతో ఆమల్లోకి తెచ్చిన జీహెచ్ఎంసీ

సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్‌లో చెత్త సమస్య జఠిలంగా మారింది. గార్బేజ్ ఫ్రీ సిటీనే లక్ష్యమని జీహెచ్ఎంసీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు విరుద్ధమైన పరిస్థితులు కనబడుతున్నాయి. ఎక్కడ చూసినా పేరుకుపోయిన చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారుల నుంచి గల్లీ రోడ్ల దాకా చెత్త పేరుకుపోతున్నది. తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజి వనరేబుల్ పాయింట్లు/జీవీపీ)లో చెత్త లేకుండా చేసేందుకు అధికారులు మళ్లీ తెరపైకి బిన్ల (చెత్త డబ్బాలు)ను అందుబాటులోకి తెచ్చారు. ఆరు జోన్ల పరిధిలో 477 జీవీపీ పాయింట్లను గుర్తించి 931 బిన్లు ఏర్పాటు చేస్తూ కమిషనర్ ఇలంబర్తి నిర్ణయం తీసుకున్నారు. ఒక్కొక్కటి 1100 లీటర్ల సామర్థ్యం గల బిన్లు జీవీపీ సెంటర్ల వద్ద ఏర్పాటు చేయనున్నారు. అడ్వాన్స్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఆర్ఎఫ్ఐడీ విధానంలో పర్యవేక్షణ జరగనుంది. 70 శాతం బిన్లులో చెత్త పడగానే ఆర్ఎఫ్ఐడీ సెన్సార్ ద్వారా ఆ రూట్‌లో ఉన్న స్వచ్ఛ వాహనాన్ని (లిఫ్టింగ్ చేసే వాహనం) అలర్ట్ చేస్తుంది. దీంతో అటుగా వెళ్లే వాహనం ద్వారా ఈ బిన్లలోని చెత్తను క్లియర్ చేయనున్నారు. తద్వారా గతంలో మాదిరిగా జీవీపీ పాయింట్ల వద్ద కుక్కలు, పశువులు చిందర వందర చేసే అవకాశాలు ఉండవని అధికారులు తెలిపారు.

బిన్ల వివరాలు ..

జోన్	తరచూ చెత్త వేసే పాయింట్లు (జీవీపీలు)	బిన్ల ఏర్పాటు
ఎల్బీనగర్	46	106
చార్మినార్	136	267
ఖైరతాబాద్	76	166
సికింద్రాబాద్	91	152
శేరిలింగంపల్లి	71	130
కూకట్‌పల్లి	57	110
	477	931

వర్షపు నీరు కాదు.. మురుగు నీరు

సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్‌లో ప్రధాన రహదారుల వెంట మురుగునీరు ప్రతిరోజూ వర్షపు నీరులా డ్రైనేజీ మూతలపై నుంచి పొంగి పొర్లుతున్నది. దీంతో ఆ దారుల గుండా ప్రయాణించేవారు ఈ దుర్వాసనను భరిస్తూ ప్రయాణించాల్సి వస్తున్నది. అంతేకాదు రోడ్డంతా డ్రైనేజీ నీళ్లతో నిండి ఉండడం వల్ల బైకులు జారి కిందపడుడి వాహనదారులు గాయాలపాలవుతున్నారు. రహదారులపై ఉండే చిరువ్యాపారాలు చేసుకునే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని పద్మారావునగర్ వాసులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

హయత్‌నగర్, జనవరి 31 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు, సాదుతండాకు చెందిన తేజావత్ రమేష్(29) హయత్‌నగర్, శాంతినగర్‌లో నివాసముంటున్నాడు. స్నేహితుడి అల్లుడు హర్షవర్ధన్‌ను అల్వాల్‌లో జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ రాయించుకొని ఆర్టీసీ బస్సులో భాగ్యలత బస్ స్టాప్ వద్ద సీఎంఆర్ ఎదురుగా దిగారు. వీరిద్దరూ కలిసి రోడ్డును క్రాసింగ్ చేస్తుండగా ఎల్బీనగర్ నుండి హయత్‌నగర్ వైపు అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకొచ్చిన పల్సర్ బైక్ నెం.(టీజీ05, 0199)పై పెద్ది శివప్రసాద్ వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో రమేశ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. హర్షవర్ధన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూ మోసం

బంజారాహిల్స్, జనవరి 31: వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చంటూ నమ్మించి బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. నవోదయ కాలనీలో నివసించే ఓ మహిళ ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటారు. వారం రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తినుంచి వాట్సప్ ద్వారా ఒక కాల్ వచ్చింది. ఇంట్లో ఉంటూనే టాస్క్‌లు చేయడం ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చని గుర్తుతెలియని వ్యక్తి నమ్మబలికాడు. టీవీ చానెళ్లకు రేటింగ్ ఇవ్వడానికి క్లిక్స్ చేస్తుండాలని సూచించారు. దీనికోసం కొంతమొత్తాన్ని తమకు చెల్లిస్తే టాస్క్‌లు పూర్తయిన వెంటనే అదనంగా డబ్బులు వేస్తామని నమ్మించారు. ఈ మేరకు ఒకటిరెండు సార్లు డబ్బులు పంపించారు. కాగా రెండ్రోజుల క్రితం ఓ టాస్క్ కోసం సదరు మహిళ రూ.89,999 పంపగా అవి తిరిగి రాలేదు. తన డబ్బులు రాలేదని ఆమె కోరగా రూ.1లక్ష వేస్తే డబ్బులు పంపిస్తామని సైబర్ నేరగాళ్లు బదులిచ్చారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

హయత్‌నగర్, జనవరి 31 : ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా రావిపహాడ్‌కు చెందిన కుంచం మల్లయ్య(42), తన బైక్‌పై కుంట్లూరు నుండి హయత్‌నగర్‌కు బయలుదేరాడు. మార్గంమధ్యలో కుంట్లూరు చౌరస్తా వద్ద హయత్‌నగర్ నుండి కుంట్లూరు వైపు వెళ్తున్న హయత్‌నగర్ డిపో-2కు చెందిన బస్సు నెం.(ఏపీ29జెడ్3523)ను అతివేగం, అజాగ్రత్తగా దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. వెంటనే బైక్‌పై ఉన్న మల్లయ్య ఎగిరిపడడంతో ఆర్టీసీ బస్సు పైనుండి వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మల్లయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు ముందు భాగం

లారీని ఢీ కొట్టిన కారు

కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

మేడ్చల్, జనవరి 31: లారీని కారు వెనుక నుంచి ఢీ కొట్టిన ఘటనలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుపై గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా రాయికోడ్‌కు చెందిన పంపాడ్ సంగమేశ్వర్(21) డ్రైవర్‌గా వృత్తి నిర్వహిస్తూ నగరంలోని అంబర్‌పేటలో ఉంటున్నాడు. మార్కెటింగ్ వ్యాపారి శికారి సుభాష్‌తో కలిసి గురువారం రాత్రి కారులో బాహ్య వలయ రహదారిపై శామీర్‌పేట నుంచి దుండిగల్‌కు వెళ్తున్నారు. వేగంగా వెళ్తున్న కారు మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతిని, సంగమేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో కలిసి ప్రయాణం చేస్తున్న సుభాష్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, క్షతగాత్రుడు సుభాష్‌ను చికిత్స నిమిత్తం తరలించగా, సంగమేశ్వర్ మృతదేహాన్ని గాంధీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ శాఖ లైన్ మెన్‌పై దాడి

మల్కాజిగిరి, జనవరి 31: విద్యుత్ బకాయిలు చెల్లించాలని కోరిన లైన్‌మెన్‌పై ఓ ఇంటి యజమాని దాడి చేశాడు. మల్కాజిగిరి ఎస్సై కొండల్ కథనం ప్రకారం.. స్థానిక వసంతపురి కాలనీ సెక్షన్‌లో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పని చేస్తున్న రిడియా నాయక్ సత్తిరెడ్డినగర్‌లో రెండు నెలలుగా విద్యుత్ బిల్లులు చెల్లించని సర్వీస్ నంబర్ 2810-31101కు గురువారం కరెంట్ కట్ చేశాడు. దీంతో ఇంటి యజమాని ఎం. సందీప్ రిడియా నాయక్‌తో వాగ్వాదానికి దిగాడు. నానా తిట్లు తిడుతూ చెంపపై కొట్టాడు. వెంటనే లైన్‌మెన్ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగా ఘటనా స్థలానికి ఏఈతో పాటు ఇతర ఉన్నతాధికారులు వచ్చారు. వారిపైనా సందీప్ తిట్ల దండకం అందుకోగా వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆటోలో వెళ్తుండగా..పేపర్ బాయ్

శరత్ బాబు

జీడిమెట్ల, జనవరి 31: గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మేడ్చల్ హరిజన వాడకు చెందిన డప్పు శరత్ బాబు (38) ఆటో డ్రైవర్. శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటలకు న్యూస్ పేపర్ పంపిణీ చేసేందుకు ఆటోను తీసుకుని బయలు దేరాడు. షాపూర్‌నగర్ నుంచి ఐడీపీఎల్ వెళ్లే దారిలో తెల్లవారుజామున సుమారు 2.40 గంటల సమయంలో శరత్ బాబును గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కబడ్డీ క్రీడాకారుడు శివకుమార్ యాదవ్ కన్నుమూత

శివకుమార్‌యాదవ్

కాచిగూడ, జనవరి 31: ఆల్ ఇండియా కబడ్డీ క్రీడాకారుడు, ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ చిట్టబోయిన శివకుమార్ యాదవ్(65)గురువారం రాత్రి గుండెపోటుతో ప్రైవేటు దవాఖానలో కన్నుముశారు. శివకుమార్ యాదవ్‌కు భార్య, ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన పార్థివ దేహాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ పార్లమెంట్ సభ్యుడు అంజన్‌కుమార్ యాదవ్, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ ఎంపీ కాసాని జ్ఞానేశ్వర్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, నందకిశోర్‌యాదవ్, నాగేందర్ బాబ్జి, ఎల్.రమేశ్, అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం హర్రస్‌పెంటలోని అంబర్‌పేట హిందూశ్మశాన వాటికలో శుక్రవారం శివకుమార్ యాదవ్ అంత్యక్రియలు నిర్వహించారు.

ధర్నాచౌక్ ప్రసంగం కేసులో.. కోర్టుకు హాజరైన కమలానంద భారతి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 31 (నమస్తే తెలంగాణ): 2013లో ధర్నాచౌక్‌లో వివాదాస్పద ప్రసంగంపై నమోదైన కేసులో కమలానంద భారతి శుక్రవారం 14వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరయ్యారు. 2013లో హిందూ దేవుళ్లపై నిజామాబాద్‌లో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తిప్పికొడుతూ కమలానంద భారతి హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై అబ్దుల్ రహమాన్ అనే వ్యక్తి మీర్‌చౌక్ పోలీసు స్టేషన్‌లో అబ్దుల్ రహమాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2013లో కమలానంద భారతిపై కేసు నమోదు చేశారు. 2013లో స్వామిని అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఈ కేసుకు హాజరుకావాలని పోలీసులు సమన్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదని స్వామిజీపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ 14వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే 2022లో జారీ చేసిన వారెంట్ పెండింగ్‌లో ఉండడంతో స్వామిజీ శుక్రవారం కోర్టుకు హాజరై వారెంట్‌ను రీకాల్ చేయాలని పిటీషన్ దాఖలు చేశారు. స్వామిజీ తరపున ప్రభాకర్‌రెడ్డి, గూడ వేంకటేశ్వర్లు కోర్టుకు వాదనలు వినిపించారు. న్యాయవాదుల వాదనల్ని ఏకీభవించిన కోర్టు వారెంట్‌ను రీకాల్ (తొలగించి) చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. వచ్చేనెల 10కి విచారణను వాయిదా వేస్తూ ఆదేశించింది.

బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ సమస్యలను పరిష్కరించండి

ఏడాదిగా తిరుగుతున్నా పట్టించుకోని పాలకులు

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్ గౌడ్

బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ సమస్యలపై కమీషనర్ హరికిరణ్‌కు వినతి అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 31. బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ సమస్యలను గత ఏడాదిగా ప్రభుత్వానికి విన్నవించుకున్నా నేటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెంటల్ అగ్రిమెంట్ లీజ్ డీడ్ రెన్యువల్ పేరిట ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు వేధిస్తున్నారని వారు వాపోయారు. నాంపల్లిలోని అబ్కారీ భవన్ ఎక్సైజ్ శాఖ కమీషనర్ సి. హరికిరణ్‌ను శుక్రవారం సాయంత్రం కలిసిన అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో లీజ్ డీడ్‌పై స్టాంపు డ్యూటీ వసూలు చేసి రెన్యువల్ చేసేవారని గుర్తు చేశారు. వెన్‌షాపులకు పర్మిట్ రూమ్‌ల విషయంలో ఉన్న నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా రెంటల్ అగ్రిమెంట్ రిజిస్టర్ సమస్యను పరిష్కరిస్తామని వైన్‌షాపుల పర్మిట్ నిబంధనలు అమలు చేస్తామని కెఎఫ్ బీర్ రేషన్ వారం రోజుల్లో తీసుకోవచ్చని కమిషనర్ హరికిరణ్ తెలిపినట్లు దామోదర్ వెల్లడించారు. టిఎస్‌బీసీఎల్ జీఎం అబ్రహాంను కలిసి తమ సమస్యలను విన్నవించుకోవడంతో పాటు సిరిసిల్ల జిల్లాలో జరిగిన బార్ సంఘటన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని హామీనిచ్చినట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంగా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చని దామోదర్ గౌడ్ సూచించారు. కమీషనర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి పి. రాజుగౌడ్, గౌరవ అధ్యక్షులు జి. విజయకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇ.రామకృష్ణ, సంయుక్తకార్యదర్శి మోహన్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, సిరిసిల్ల జిల్లా నాయకులు మారుతీ, కోదాడ నాయకులు పాల్గొన్నారు.

1,190 సెల్‌ఫోన్లు రికవరీ

సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ): చోరీకి గురైన 1,190 సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు రికవరీ చేసి, సంబంధిత యజమానులకు అందచేశారు. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైమ్ డీసీపీ కె.నర్సింహ వివరాలు వెల్లడించారు. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా చోరీకి గురైన సెల్‌ఫోన్లు రికవరీ చేస్తున్నట్లు.. గడిచిన 50 రోజుల్లో ఐదు జోన్ల పరిధిలో చోరీకి గురైన రూ.3.55 కోట్ల విలువైన 1,190 సెల్‌ఫోన్‌లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. అందులో మాదాపూర్ సీసీఎస్ పోలీసులు 255, బాలానగర్ 250, మేడ్చల్ 208, రాజేంద్రనగర్ 157, శంషాబాద్ 140, బాలానగర్ లా అండ్ ఆర్డర్ జోన్ పోలీసులు 113, మేడ్చల్ లా అండ్ ఆర్డర్ జోన్ పోలీసులు 41, మాదాపూర్ జోన్ పోలీసులు 16, శంషాబాద్ జోన్ పోలీసులు 10 చొప్పున సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. రికవరీ చేసిన ఫోన్లను బాధిత యజమానులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ చనిపోయిందని కూతుళ్ల ఆత్మహత్యాయత్నం

మృతదేహంతోనే 3 రోజులు జీవనం.. వారాసిగూడలో విషాదఘటన

లలిత (ఫైల్)

సికింద్రాబాద్/ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: హఠాత్తుగా.. అమ్మ చనిపోయింది. కాళ్లకింద భూమి కదిలింది. ఓదార్చేందుకు, ధైర్యం చెప్పేందుకు నాన్న లేడు. ఏం చేయాలో అర్థం కాక ఆ భీతిలో కూతుళ్లు కూడా మానసిక స్థైర్యాన్ని కోల్పోయారు. ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. విషయం బయటికి చెప్పే సాహసం చేయలేక అమ్మ పార్థివ దేహంతోనే రెండు మూడు రోజులు గడిపారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సికింద్రాబాద్ వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన కథనం ప్రకారం లలిత(45) రెండు నెలల నుండి బౌద్ధనగర్‌లో తన ఇద్దరు కూతుళ్లతో కలసి నివసించేది. దాదాపు 5ఏళ్ల క్రితమే లలిత భర్త కుటుంబ కలహాలతో వదిలి వెళ్లిపోయినట్లు తెలిసింది. ఇద్దరు కూతుళ్లు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఆరోగ్యంగానే ఉన్న లలిత ఇటీవల కొద్దిగా మానసిక స్థితి కోల్పోయినట్లు కనిపించేదని ఇంటి యజమాని తెలిపారు. కాగా, ఈ నెల 23న గురువారం లలిత మృతి చెందింది. కానీ ఈ విషయం బయటకు పొక్కకుండా కూతుర్లు శవంతోనే గడిపారు. పూర్తిగా మానసిక స్థైర్యాన్ని కోల్పోయి వారు కూడా ఆత్మహత్యకు యత్నించారు. చేతులపై కత్తితో కోసుకున్నట్లు ఆనవాలు చూపించారు. శుక్రవారం వారిద్దరూ వారాసిగూడ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలికి పోలీసులు చేరుకొని క్లూస్ టీం ను రప్పించి వివరాలు సేకరించారు. ఘటనా స్థలికి ఈస్ట్ జోన్ చిలకలగూడ ఏసీపీ జయపాల్ రెడ్డి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనను అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ప్రిన్సిపాల్ జ్యోతికి చెక్కు అందచేస్తున్న వెంకటలక్ష్మి

ముషీరాబాద్, జనవరి 31: తాను పని చేసిన విద్యాలయం అభివృద్ధికి పదవీ విరణ చేస్తున్న ఓ ఉపాధ్యాయురాలు భారీ విరాళం ఇచ్చింది. బీఆర్ఆర్ బాలికల హైస్కూల్‌లో మూడు దశాబ్దాలుగా తెలుగు పండిట్‌గా పనిచేసిన ఎ.వెంకటలక్ష్మి శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమె రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీటీ జ్యోతికి అందజేశారు. దీంతో తోటి అధ్యాపకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూళ్లు టీచర్లు మంజుల దేవి, అనంద గౌరి, సరోజినిరెడ్డి, నివేదిత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

★మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ కావలెను. 8106734546. NT-329010

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

PLOT FOR SALE

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★చౌటుప్పల్ దగ్గర హైవే వెంచర్ ప్లాట్లు HMDA, RERA అప్రూవ్డ్ గజం (21,999/-) ఆఫర్ రేటు 17,999/- కొద్దిరోజులు మాత్రమే. బ్యాంక్ లోన్. Ph: 9396882299. NT-329051

★Bangalore Highway DTCP with RERA Approved Venture just Rs. 6,999/- only. Bank Loan available. Call: 6301366904. NT-329014

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. NT-326649

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

FLAT FOR SALE

★Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2&3 BHK Dlx. Flats Ready to Occupy with Occupancy Certificate. No GST, Community of 75 Flats. Ph: 9440148865, 9849529518. NT-1705

LEASE / RENT

★5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-336650

WANTED

jobs Apply Now!

★అర్జెంటుగా శేరిలింగంపల్లి మున్సిపాలిటీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం. సంప్ర: 9392663777, 9246663777. NT-326647

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

CHANGE OF NAME

★I, ANUGU SANJEEVA REDDY, S/o. Anugu Chandra Reddy, R/o. H.No. 1-40, Palmakul (V),